R.No.M 3152. Estd. 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 29 | శుక్రవారం - 19-7-46 - నెల్లూరు. | వెల 0—1—6

భారత దేశమంతటా తపాలాసమ్మె

యావద్భారత దేశంలో పలుప్రాంతాలు 10 తేది అర్ధరాత్రివేళను తపాలా చిన్న ఉద్యోగులు మెయిల్ సర్వీస్ వుద్యోగులతోసహా సమ్మె ప్రారంభించారు. తమ ప్రస్తుతవేతనమువల్ల వారిలో అధికమైన, తీవ్రమైన, కేవలం వట్టరాని అసంతృప్తి ముఖ్యకారణం. యిదివరకు పోస్టల్‌పనివారలు ప్రభుత్వానికి తమ వేతనము హెచ్చింపుకోరకు రెండుసార్లు సమ్మెనోటీసులిచ్చారు. దీనిమూలంగా 1944 సం.లో ప్రభుత్వం ఒక దర్యాప్తుసంఘాన్ని నియమించడం జరిగింది. ఆ సంఘం కొద్దిరుపుదర్యాప్తు ఎక్కువచేయుటం, సత్ఫలితం కొంతలివ్వ యీసంఘం యింకేమీచేయలేకపోయింది. అన్ని కాలాల్లో జీతాలమీద ఎక్కువగా ఆధారపడి నేసరకు. వారికి పైనవచ్చుచద్ది ఆహారం కానీ మొదటినుంచి పోస్టల్, సహకారశాఖల్లో అంచగొందిరవం వుండనేవుండదని ప్రతీతి. అటువంటప్పుడు తమకు దుపు కాలకుండా జీతం హెచ్చించమని అడిగితే ప్రభుత్వం పెడచెవినిపెట్టడం మరీ పోస్టల్ చిన్నఉద్యోగులను సమ్మెకు తెచ్చుగొట్టినట్లయింది.

తంతి, తపాలాశాఖలతోగూడిన 7 శాఖల ఫెడరేషన్, దాని అధ్యక్షుడు కేంద్ర అసెంబ్లీసభ్యుడు దివాన్‌చమన్లాల్ యీసమ్మెకు తాము తోడ్పడమని ఒకప్రకటనచేశారు.

కానీ అఖిలభారత పోస్టుమెన్ చిన్నవుద్యోగుల సంఘ ప్రధానకార్యదర్శి ఒకప్రకటనచేస్తూ వివాదపరిష్కారం తీర్పుచెప్పేవరకు పోస్టల్‌సమ్మెను వాయిదావేయవలసిందని దివాన్ చమన్లాల్ చేసినప్రకటన సమంజసంగాలేదని, తమ యూనియన్‌వాంఛలు న్యాయయుక్తమైనవి, సమంజసమైనవని, తమవాంఛలు అంగీకరిస్తున్నట్లు అధికారులేమి ప్రకటనచేయలేదని, యీయూనియన్‌కాల వాంఛలేమీ న్యాయపరిష్కర్తకు తెలియజేయుబడలేదని 10 తేది అర్ధరాత్రి నుండి సమ్మె ప్రారంభించమని దేశంలో అన్నిప్రాంతాలలోని పోస్టల్‌సంఘాలకు విజ్ఞప్తిచేస్తూ తెలియజేశారు.

వివిధ రాష్ట్రాలలో సమ్మెలు

బొంబాయి

పోస్టుమెన్, పార్శిల్లుక్లెర్కులు బాంబై 10 తేది అర్ధరాత్రినుండి పనినుండీ విరమించారు. సాయంత్రం ప్రొద్దుపోయేవరకు పోస్టుటెలిగ్రాఫ్ ఆఫీసులదగ్గర జనసమూహాలు ఎక్కువయ్యాయి. ఎక్కడచూచినా తపాలాపెట్టెలనుగూర్చి చర్చలే. టెలిగ్రాంలు తీసుకవెళ్ళేవారుగూడా పోస్టుమెన్లతో సమ్మెచేయదలచి మరం విరమించింది. 14 తేదినుండి సమ్మె ప్రారంభించారు. పట్టణంలోని తపాలాపెట్టెలన్నిటికీ సీళ్లువేయడానికి పోస్టల్ అధికారులు నిర్ణయించారు.

పూనాలో

10 తేది జరిగిన పోస్టల్‌పనివారల సభలో తమ కోర్కెల ప్రభుత్వం అంగీకరించేవరకు సమ్మె కొనసాగించాలని తీర్మానించుకున్నారు. పోస్టాఫీసులన్నీ ఖాళీగావున్నాయి. దాదాపు 200 మంది పోస్టు టెలిగ్రావ్ వుద్యోగులు సమ్మెచేస్తున్నారు.

బొంబాయిరాష్ట్రంలో యింకా అహమ్మదాబాద్ షోలాపూర్, అహమ్మద్‌నగర్ మొదలైన పాంతాల్లో సమ్మెసాగుతోంది.

బెంగాలు

కలకత్తాలోపనిచేసే 2000 మంది పోస్టువుద్యోగులందరు సమ్మెను 10 తేది అర్ధరాత్రినుంచి సాగిస్తున్నారు.

సంయుక్తరాష్ట్రాలలో

యు. పి. లో పోస్టల్‌సర్వీసు తీవ్రవిఘాతం ఏర్పడింది. ఆగ్రా, కాశీ, అలహాబాదు, బరేలీ, కాన్పూరు, లక్నో, మున్నగు నగరాలలోని పోస్టాఫీసులలో పూర్తిగా సమ్మెసాగుతున్నది. ముఖ్యంగా జిల్లాలలో సమ్మె జరగడంలేదు

అలహాబాదు

స్టేషన్లో రైల్వేమెయిల్ సర్వీసు ఆఫీసుముందు నేలమీద పడుకొని తపాలాసంచుల రాకపోకలకు అభ్యంతరం కల్గిస్తూ సత్యాగ్రహం చేస్తుండిన సత్యాగ్రహులను 45 మందిని అరెస్టుచేశారు.

విద్యార్థులు పోస్టల్ సంఘాలను మోయవద్దని ప్రచారంచేస్తున్నారు. యీ పికిటింగులో విద్యార్థులు లాఠీదెబ్బలకుసైతం గురియవుతున్నారు. సమ్మె తీవ్రరూపం దాలుస్తుంది.

ఢిల్లీలో

ఢిల్లీలో దాదాపు 700 మంది పోస్టల్‌పనివారలు సమ్మెచేస్తున్నారు. గుమాస్తాలుమాత్రం పనిచేస్తున్నారు. పోస్టాఫీసులముందు పోలీసులు కావలాకాస్తున్నారు.

మద్రాసురాష్ట్రంలో

ముందు అఖిలభారత పోస్టుపనివారల సంఘాలు యిన మద్రాసులో సమ్మెచేయకుండా వుండేదానికి పూనుకున్నారు. కానీ అధ్యక్షునిఆజ్ఞను తోసివేస్తూ 13 తేది పోస్టువారల అత్యవసర సమావేశంజరిపి 13 తేది అర్ధరాత్రినుంచి సమ్మెచేస్తున్నారు. అఖిలభారత యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ వి. జి. దాల్వీగారి ఆదేశానుసారం రాష్ట్రీయమంతటా తంతి తపాలాశాఖకుచెందిన పోస్టుమెన్, కొద్దిజీతాల పనివారు కాలసిలంబనలేకుండా వెంటనే సమ్మెకట్టాలని తీర్మానించి, అన్నిసంఘాలకు తెలియజేశారు.

మైసూరులో

10 తేది మైసూరుసంస్థానపు 1000 మందిపన్వర్లు సమావేశమై అర్ధరాత్రిమంచి సమ్మెచేయడానికి తీర్మానించుకున్నారు. యిది మద్రాసురాష్ట్రీ యూనియన్‌కు అనుబంధశాఖమైనా రాష్ట్రీసంఘఆజ్ఞను తిరస్కరించి మొదటినుండి సమ్మెకట్టారు.

మధురలో.

చెన్నరాష్ట్ర పోస్టల్‌యూనియన్ సమ్మెనోటీసును వుపసంహరించుకున్నప్పటికి మధుర యూనియన్ మాత్రం సమ్మెచేయడానికి నిర్ణయించి 10 తేది అర్ధరాత్రిమంచి సమ్మెచేస్తున్నారు.

పోస్టుపనివారితో ప్రభుత్వం సంతృప్తికరమైన సమాధానానికి రాకపోతే సమ్మెదారులలో కొందరు నిరశనవ్రతం ప్రారంభించుటకు నిర్ణయించారు.

ఆంధ్రదేశంలో

రాష్ట్రీంలో పలు తమిళజిల్లాలలో ఏర్పడినసమ్మె ఆంధ్రదేశానికిగూడా ఎగబ్రాకింది.

కాకినాడలో సోమవారం వుదయంనుండి సమ్మె ప్రారంభించారు.

రాజమండ్రిలో 50 మంది పోస్టుమెన్ కొద్దిజీతము పనివారు 10 తేదినుండి సమ్మెగట్టారు. అక్కడ బహిరంగద్వారాలవద్ద అరుకేంద్రాలవద్ద రిజర్వుపోలీసులు కావలాకాస్తున్నారు.

గుంటూరులోగూడా 18 తేది నుండి సమ్మె ప్రారంభమైంది. అయిను కేంద్రాలలో ప్రజలు మామూలు బహిరంగంచేస్తున్నారు. కాని అక్కడ జనసమ్మర్దం తెరిపిలేకుండా వున్నారట.

యింకా చీరాల, పిఠాపురం మొదలయిన కేంద్రాలలోగూడా సమ్మె సాగుతోంది

నాయకుల ప్రకటనలు

పోస్టల్ పనివారలసమ్మె న్యాయయుక్తమైనది. సమ్మెపట్ల ప్రజలు తమ సానుభూతి ప్రదర్శించాలి. ప్రస్తుతం సమ్మె ఏర్పడడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని రాష్ట్రపతి నెహ్రూ.

కడుపునిండా తిండికిలేదానికి పనిపోయే జీతమిస్తుందని ప్రభుత్వాన్నడిగితే వారు పెడచెవినిపెట్టడంతో పనియుం. సమ్మెన్యాయసమ్మతమైనది. వెంటనే సమ్మెదారుల కష్టనిష్ఠూరాల విచారించి. వారికోర్కెలం తీర్చాలని జయప్రకాష్.

ప్రజలు యెంతో ఓర్పువహించియున్నారు. పనా అధికారులు ప్రస్తుతం పరిస్థితి సర్వసాధారణంగా వున్నట్లు, సమస్యనుగురించి విచారంగా ఆలోచించుకోవచ్చునన్నట్లు ప్రవర్తిస్తున్నారు. వారు సకాలంలో చర్యతీసుకోకపోతే యీసమ్మె యితర సర్వీసులకు గూడా విస్తరించవచ్చు. అప్పుడు ఎట్టిపరిణామాలు వుత్పత్తిల్లగలవో వూహించలేమంటూ సర్దార్‌పటేల్ పోస్టల్‌సమ్మెనుగురించి ప్రకటనచేశారు.

గాంధీజీ: మీసమ్మె న్యాయసమ్మతమైనదే. ప్రశాంతంగా సమ్మెజరపండని పోస్టల్‌వారికి సలహా యిచ్చారు. మధ్యవర్తిద్వారా వివాద పరిష్కారానికి బొంబేప్రభావి ఎక్కువశ్రద్ధతీసుకున్నారు మధ్యవర్తి తక్షణం 78 లక్షలు పోస్టల్ చిన్నవుద్యోగుల వేతనాల హెచ్చింపుకు యిచ్చేటట్లు. తరువాత 108 లక్షలు యిచ్చేటట్లు తీర్పుచెప్పారట.

లోకాభిరామాయణం

★ కాంగ్రెసునిర్ణయం మధ్యస్థమార్గంలో బడ్డది—

ముస్లింలీగ్ కొత్తపేచీ—

★ అడుగనిసలహా—

పోస్టల్‌పనివారలసమ్మె—

★ తక్కెళ్ల జగ్గని ధర్మబోధ—

—దుంది జగన్నాథం,

స్వనకు అది పనికిరాకపోతే 'ప్రజాప్రతినిధి పరిషత్తు'ను భగ్నంచేసివస్తాము. —మౌలానాఆజాద్.

ప్రజాప్రతినిధి పరిషత్తును ప్రత్యక్షయుద్ధరంగంగా మార్చివేయవలెను. —జయప్రకాశనారాయణ

కాంగ్రెస్‌నిర్ణయం లోకాభిరామాయణంలో గతవారం సూచించినట్లే మధ్యస్థమార్గంలో కిపెలరా పోరణిలోవున్నది. శ్రీ జయప్రకాశనారాయణ కోరినట్లు ప్రజాప్రతినిధి పరిషత్తు ప్రత్యక్ష యుద్ధరంగమైతేనే, బ్రిటిష్‌ప్రతిపాదితరూపం దగ్ధమైపోయేది.

ఢిల్లీ పరిషత్తులో పాల్గొనేనాయకులకు శ్రీ జయప్రకాశ్‌నారాయణ సంఘటించే కార్మిక, కర్షక తదితర దేశసేవక శక్తులకు. ఆజాద్‌హింద్ ఫౌజు శక్తులకు, ఫార్వర్డుబ్లాక్ 'ప్రజలకే సర్వాధికారం' అనే నినాదంతో సంఘటించే దేశసేవక, సైనిక నావిక కార్మిక. కృషిక శక్తులకు వీటికన్నింటికీ.... పరస్పరవైరుధ్యం వుండవవసరంలేదు. వుండకూడదు. తాత్కాలికంగా ఢిల్లీ పరిషత్తులో పాల్గొనేవారికి, దానిని త్రోసివేసి వెలుపలవుండి సామ్రాజ్య విరోధశక్తులను సంఘటించి వాస్తవమైన, సంపూర్ణమైన సర్వాధికారంకల్గిన ప్రజాప్రతినిధి పరిషత్తును నిర్మించేటందుకు పూనుకునేవారికీ వైరుధ్యంవున్నట్లు కన్పించేమాటనిజమే. ఇది కేవలం స్థూలదృష్టి. ఇందులోని అంతర్యం సూక్ష్మదృష్టిగల వారికి సుగ్రాహ్యం.

దేశంలో ఆగస్టు ఉద్యమఫలితంగా, నేతాజీనల్పిన సంగ్రామం ఫలితంగా సైనికులు, నావికులు, పోలీస్ జవాన్, విల్లాబంట్రోతు, పాకీవాడు, ప్రతిపనివాడు, రైతు, ప్రజాపీకంలోగల ప్రతిశక్తి జాగృతిపొందినది. సమయమునకుముందే కొన్ని తిరుగుబాట్లు జరిగినవి. పనివారలసమ్మెలు దేశవ్యాప్తమైనవి. సంస్థానప్రజలు మేల్కొన్నారు. ఆగ్రహిస్తున్నారు. క్విట్ కాశ్మీరాన్ని క్విట్ సంస్థానాలు చేయరాదా అని కూడా వినికిడి. షానవాజ్‌ఖాన్ కాంగ్రెస్ వలంటీరుదళాన్ని నిర్మించబోతున్నారు. ఇవన్నీ ఒకదానికొకటి సంబంధించినవిషయాలే. లేబర్ లో జాతీయశక్తులు ఇతోధికంగా కల్పించుకుని పనిచేస్తున్నవి. ఏమిటిదంతా? దేశంలోని జాగ్రదావస్థకు తార్కాణం.

లోపలివారిని, వెలుపలివారిని ఏకంచేసేందుకు ఈజాగ్రదవస్థను మెళకువతో జాతీయంగా మెలిదిప్పవలెను.

ఢిల్లీపరిషత్తు దర్వలమూలంగా రాగలపేచీలు ఈ సందర్భంలో ఏర్పడగలవు.

1 బ్రిటిష్‌సైన్యం తరలిపోవడం.

2 బ్రిటిష్ ఆస్తిపాస్తులను వ్యాపారాలను కట్టిపెట్టి, లెక్కతేల్చుకుని మూట-ముల్లె కట్టుకోవడం.

3 విదేశ వ్యాపారంలో మనకు పరిపూర్ణమైన స్వేచ్ఛ.

4 మన విదేశాంగనీతి మనదే.

5 ఇండియా-బ్రిటన్ సంధిపత్రం.

మొదటిపాయింటు సర్‌స్టాఫ్‌ఆర్డర్‌లెక్ అంగీకరించరు. ఇంక ఏదేండ్లపాటు ఇక్కడేవుంది, మనసేనను పూర్తిగా మనపరంజేసి పోదామని ఆ నిష్కామకర్ముని సంకల్పం.

కడపటిపాయింటు అంతరంచెక్లిష్టమైనది. మనకు ఇష్టంకాని సంధిపత్రాన్ని ఎంతమాత్రం అంగీకరించేదిలేదని భారత రాష్ట్రపతి నెహ్రూ ప్రకటించారు.

—కొరవ 8-వ పేజీలో.

THE
METROPOLITAN INSURANCE Co., Ltd.
(Head Office: Calcutta)

The Most Progressive Indian Life Office of its age.

Spectacular Progress during the year 1945

Total Business in force	over	7,34,86,000
New Business completed	,,	3,20,77,000
Total Assets	,,	72,58,000
Life Fund	,,	66,36,000
Premium Income	,,	33,21,000
Claims Paid	,,	18,51,000

Applications are invited for representation of this progressive Life Office on attractive terms. For particulars, please apply to:

Madras Branch
No. 52-53, Thambu Chetty St., G. T. MADRAS.

Madras Office
29. Sandapettai St., MADRAS.

Bezwada Office
17/114, Swamy Street, Gandhinagar, BEZWADA.

అప్పారావుగారికి సన్మానము.

పురాణబ్రహ్మ శ్రీ సోమం అప్పారావుగారి బుర్ర్రలో గీతోపన్యాసానంతరం శ్రీ మా ॥ కోదండరామ స్వామి దేవాలయమునందు, రామచంద్రారెడ్డిగారు, వారి బంధువర్గమునందు రు 750 ఇన్నూ, మేనమామ దశరథరామరెడ్డిగారు రు 232 లు, మరికొందరు రు 30 లు తల్లి వెయ్యిరూపాయలిన్నూ, దేవాల వాస్తవ్యులు రు 232 ఇన్నూ శ్రీ అప్పారావుగారికి సమర్పించి సన్మానించిరి. వారి పురాణశ్రవణం శ్రవణ పేయంగా, హృదయానందంగా, భక్త్యావేశ పూరితంగా, పండిత పామరజనరంజకంగా, మధుర మయంగా, విషయపూరితంగావుండి శ్రోతల నానందార్థి నోలలాడించునుగదా! యూనివర్సిటీ ఇట్టివారిని ఉపన్యాసకులుగా యేల స్వీకరించకూడదు.

— — —శ్రోత.

నెల్లూరు జిల్లా కోర్టులో
ఒ. పి. నెం. 70—46.

1 వాది రామలింగారెడ్డి కుమార్తె బుజ్జమ్మ కుమార్తె 2 బుజ్జమ్మ మైనర్లు —ముత్తుకూరు.
యూదూరు యాశ్వరమ్మ:—పిటిషనరు.
1 వాది సరస్వతమ్మ వగైరా:—రెస్పాండెంట్లు.
యీనెంబరున మైనర్లకు స్వత్తి మైనర్ల మేనత్త అగు యూదూరు యాశ్వరమ్మె తనను గార్డియనుగా నియమించమనికోరుచూ పెట్టియుండుపిటిషను ఆదేవిధం విచారణ తే 6—8—46 తేదికి వాయిదావేయబడి యున్నది. —మామిడిపూడి రామకృష్ణయ్య,
పిటిషనర్ ప్లీడరు.

Teacher Wanted

★

Applications are invited so as to reach the undersigned on or before 24th inst. for the post of a secondary grade teacher on a scale of Rs. 30-2/1 - 50 + 16 dearness allowance. Non-Brahmin Candidates preferred.

M. Krishnamachari,
Correspondent
R. K. HIGH SCHOOL
ALLUR
Nellore Dist.

కావలి డి. ము. కోర్టులో
ఐ. ఏ. 541/46. అసలు నెం. 53/46.
వాది:—రాటికొండ చినసుబ్బయ్య.
ప్రతివాదులు:—పులివర్తి వరికింహ్వ 2. గద్దల అంకి.
యీనెంబరువాది యీకోర్టుపయిన ఇ. ఎ. నెం. 522/45 రు క్లెయింఆర్డరు రద్దుపరచుటకు యింకా ఇతరపరిహారములకు లేటు గద్దల యలమంద యొక్క జనరలుదాది of క్రెడిటర్సుతర్ఫున దావాతెచ్చి C. P. C. O. I. R. 8 ప్రకారము పర్మిషనుకోరుచూ పిటీషను దాఖలు చేసినందుకు నోటీసు: మిత్రము తే 3-8-46 దికి వాయిదా వేయబడియున్నది.

యం. రామస్వామిఅయ్యరు, బి. ఏ.
వాది ప్లీడరు.

జమీన్ రైతు సాలుచందా	5—0—0
అర్ధసంవత్సరానికయితే	2—12—0

ప్రమేహభాస్కర (రిజిష్టరు)

సమస్త మూత్ర వ్యాధులు, మేహపాదలు, గ్రంథులు, వ్రణములు, కరిమేహము, ప్రారంభకుష్ఠు మున్నగు వ్యాధులను హరించుటలో వజ్రాయుధము. గుణహీనమని రుజువుచేయువారికి రు 100/లు బహుమానము. మా కేటలాగు ఉచితముగా పంపబడును. వెల (1నెల) 120 మా. రు 8—0—0 లు పోస్టుఖర్చులు వగైరా ప్రత్యేకము.
బ్రాంచ్:—విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.

జమీన్ రైతు

స్వయ ఆషాఢ బహుళ పంచమి,

19—7—46 :: శుక్రవారం.

పోస్టల్ సమ్మె.

రోమునగరం అగ్నిజ్వాలలకు ఆహుతి యౌతూంటే, నీరో చక్రవర్తి పాటలు పాడుకుంటూ కూచున్నాడట.

ఇదెంతనిజమోగాని, పనివారలు మలమల మాడుతుంటే, భారతప్రభుత్వంమాత్రం యీనాడు అంతపనీ చేస్తున్నదనవలసివస్తున్నది.

కూటికిజాలని జీతభత్యాలు, మితిమీరినశ్రమ మున్నగు అనేకరీతుల పోస్టల్‌వుద్యోగులు చిరకాలంగా వెతలందుచున్నారు. విసిగి వేసారి, తమ కష్టనష్టాల ప్రణాళికనందజేసి, వాటినీదేర్పవలసిందిగా కోరారు. కోర్కెలీదేర్పువిషయంలో సమ్మె తధ్యమని మనవిచేశారు.

ప్రభుత్వం మధ్యవర్తినివేసింది. ఆ మధ్యవర్తి తీర్పుచెప్పేలోగానే సమ్మెప్రారంభించటం అశాస్త్రీయమని వాదిస్తోంది. ఈధర్మపన్నాలు "కడుపులో చల్ల కదలనివారికి" చెప్పనలసిందేగాని, మండేకడుపుతోవున్న సన్నజనానికా యీధర్మోపదేశాలు!

సర్దార్ వల్లభాయిపటేల్ అన్నట్లు మొగల్ దర్బారు పక్కన చిత్తముర్పినపుడు చిత్తగించుతామంటే యెలాకుదురుతుంది? అందులోను ప్రధానకీలకమైన పోస్టల్‌శాఖలో సమ్మెచాయలు పొడగట్టుచున్నను, మందగొందితనముగ మెలంగటం గర్హనీయముగాదా? సమ్మెనోటీసు గడువులోపుగనే మధ్యవర్తి తీర్పుచెప్పించి,పనివారలకోర్కెలనీదేర్పువిషయమై తామనుసరించనున్న వైఖరిని తేల్చి చెప్పినట్లయితే, సమ్మె జరపటమో? లేదా, సకాలంలో నిర్ణయించుకొను అవకాశమేర్పడేది. కాని అట్లుచేయక తీరా సమ్మె ప్రారంభమైనపిమ్మట, మధ్యవర్తి తీర్పు విషయమై యింకను తర్జనభర్జనలతో కాలయాపనచేస్తూండటంచూడ, వెనుకటి రోమ్ చక్రవర్తి నీరోను నేటి ఢిల్లీ తెల్లదొరసాబు మరపించినట్లనిపిస్తుంది.

"శాంతియుత పరిష్కారమార్గము లన్నియు విఫలమైనపుడు సమ్మెను కట్టకడపటి ఆయుధముగామాత్రమే ప్రయోగించవలెనని పనివారందరి దృఢసంకల్పం" అని మావిశ్వాసం. కావుననే తొందరపడి, దాల్వీ యూనియను సమ్మెప్రారంభించినా ఫెడరేషను సమ్మెలో పాల్గొనలేదని మా అభిప్రాయం. అంతమాత్రాన ఫెడరేషనుఅభివృద్ధి నిరోధకపంథాన నడుస్తున్నదని "యూనియను కార్మికులు" తలంచరాదు.

ఫెడరేషను నాయకులు దివాను చమనలాల్ గారన్నట్లు "మధ్యవర్తిని వేసిందిగదా! ఆయన తీర్పేమో చూచుకొని అవసరమైతే అంతా సమ్మె చేదాం"అనే తత్వంతో సమ్మెను "తాత్కాలిక"ముగ ఒక పక్షంరోజులు వాయిదావేసి వున్నట్లయితే, ఇప్పటివరకి చల్లాచెదురుగాగాక ఒకేసమయంలో దేశమంతటా,పోస్టల్‌సమ్మె జరుగుటకు వీలుండేది కాని అపాటి 'ఓపిక' చూపితే పిల్లచకూతలం గాజాలమని భ్రమించి 'సమ్మె'ను సృష్టించడానికి కార్మికులు బహు ప్రయాసపడటలో అంతరార్థం లేకపోలేదు" కార్మికులదవుకదారు నాయకత్వ తాపత్రయమే యీవేగిరపాటుకు కారణము"ని మా అభిప్రాయం.

ఐతే కార్మికులు త్వరపడి సమ్మెప్రారంభించారని యితరులు దాన్ని ఐహాస్య రించవద్దు; నీరసింపజేయరు.

దివాన్ చమనలాల్‌అన్నట్లు "సమ్మెను భగ్నపరచటం మనపనిగాదు. సుమనోహాత్తమున, ఐండుశక్తితో పోరాటం వచ్చుటకు సమాయత్తమైవుండాలి, మధ్యవర్తి తీర్పుపై నాయకుల పెర్ల

భావతరంగాలు —శ్రీ లంకాశర్మ

ఇంటిలోనిపోరు ఇంతింత గాదయా....

దక్షిణాఫ్రికాలోని భారతీయుల సత్యాగ్రహం దినదినమూ తీవ్రతరమౌతూన్నది. 'ప్రపంచ ప్రజలందరు సోదరులు' అను విశ్వమానవ సౌభ్రాతృత్వం వినిపిల్లవలెనని ఒకవంక పెద్దన్నలు పెద్దపెట్టున, పేరోలగమున, వల్లించుండి, స్మట్స్‌సేనాని వర్ణాహంభావముతో, తనదేశంలోవుంటున్న భారతీయులను 'మాల'వారికన్న హీనముగచూస్తూ, వల్లి తీరో కలసిమెలసి తిరగటానికి వీలులేకుండా శాసన నిర్బంధములు కల్గిస్తుంటే, యెంతకాలం సహింతురు?

"చెల్లియో చెల్లకో తమకుచేసిన యెగ్గులు సైచిరింతకాలము." ఇక సహింపజాలము అని ఎదురు తిరిగారు.

తెల్లసేనాని స్మట్స్ దుర్వ్యవహారమను మద్రాసు 'తెల్ల' గవర్నర్ నైరం విమర్శించారు. 'మనసికోకమాట' అన్నారు. కాని స్మట్స్‌పట్లమాత్రం ఇది అన్వయించదని తేలిపోయింది.

భారతీయుల శ్రమఫలితమువనే స్మట్స్ రాజ్యమీనాడు సుందరసీమయై, బంగరుభూమియై భాసిల్లగల్గుచున్నది. కాని 'ఆక్కరతీరిన తర్వాత' అన్నట్లు నుంతైన విశ్వాసములేక భారతీయుల నవమానపరుస్తుంటే అన్యతంత్రి, దోహంకుం భారతప్రభుత్వం కాబట్టి కండ్లారపరాభవమును గాంచియు,మిన్నకుండ గల్గిందిగాని మరేప్రభుత్వమైన సహించెడిదా? యిప్పుడే వనట్లయితే, యీపాటికి ఆటంబాంబుల ప్రయోగంవరకు దారితీసెడిదే. యుద్ధజ్వాలలు ఆరకముందే మహాప్రళయం సంభవించెడిదే;

పోరాడగా, పోరాడగా యీనాటికి 'మూలనున్న ముసలమ్మ' లేచినట్లు, భారతప్రభుత్వమూ కన్నెర్రచేసింది. స్మట్స్ దక్షిణాఫ్రికాలో వ్యాపారసంబంధాలు నిషేధించింది!

పుట్టినన్నాళ్లకు పురుషుడు యత్నంచేసినట్లయింది. కాని యిదేవాలుతుందా మహామదాపురాస్మట్సును దారిలోపెట్టడానికి! ప్రపంచమంతటిచేత పరిహసింపబడిన వాడుగాని తెలివివచ్చినట్లు ప్రవర్తించడు.

కాబట్టి మిత్రరాజ్య సమితిదాకా దివాల్లుపెట్టిందాం. అప్పుడుగాని 'మతిమాంద్యం' పోదు.

* * *

ఇంటిలోనిపోరు

"చెప్పులోనిరాయి చెవులోని జోరీగ
కంటిలోనినలుసు కాలిముల్లు
యింటిలోనిపోరు యింతింతగాదయా"

అని వేమన పిచ్చివాడై అన్నాడా? ఏంత అనుభవంమీద చెప్పినమాటయిది!

అకాలానికి ఆ 'వేమన' అన్నట్లుగనే, నవయుగ వీరబోధకుడు—మహాత్ముడూ అదే అంటున్నాడు.

బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు సంఘసభలో అమాత్యపొత్యంపట్ల కాంగ్రెస్ అగ్రనాయకులు అనుసరించినవైఖరిని విమర్శిస్తూ, (వీనికి విందిస్తూనాలు) కొందరు మిత్రులాడిన పరుషవాక్కులకు పరిహసించుకొనియే, మహాత్ముడామాట అన్నాడనుకుందాం. అట్లనటంతప్పా?

కాదాలదు, కానేరదు.

కాంగ్రెసు జాతీయ విప్లవోద్యమమేగాదు; జాతీయ విప్లవసమితియుగాదు. దాని కి రాజకీయార్థిక, సాంఘిక సిద్ధాంతములు, ఆశయసాధనకు అనుసరించదగుమార్గము నిర్ణీతమయ్యే వున్నాయి. దాన్ని అంగీకరించి, అనుసరించేవారికే కాంగ్రెసులో స్థానం దదగునుగాని, మాటి మాటికి మాటిపోటీమాటలతో 'పోల్లుపారిచేవారికి కాంగ్రెసులో తావుండటంఅంటే 'గారవితో వంగోక్కున్నట్లు'న్నమాటే.

అట్లని కాంగ్రెసులో నియంతృత్వం నిబిడీకృతమైవున్నదని భ్రమించరాదు. లక్ష్యసాధనకు మార్గం నిర్ణయించుటవల్ల అందరు సభ్యులు తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చవలసిందే అంచిరి సమ్మతమై. అది సాధ్యంగానపుడు అధికసంఖ్యాకుల అంగీకారముపై, మార్గం నిర్ణయించబడవలెను. ఐతే అభిప్రాయాలు వెలిబుచ్చటంలో భాషకు హద్దువుండవలదా? సోదరుల అభిప్రాయాలను అర్థంచేసుకో ప్రయత్నించవలదా?

ఆజాద్‌అంతటివారు స్వాతంత్ర్యసిద్ధికి రాజ్యాంగ పరిషత్తు వుపకరించదనీ, దాన్ని భగ్నంచేసి స్వరాజ్యం సాధిస్తామని ధీరోదాత్తముగ, దావగర్భితముగ పల్కినప్పుడైన, అగ్రనాయకులవైఖరిని శంకించుట మానవలసియుండె. కాని 'మనసులు వేరైనపుడు' అది అసాధ్యముగదా? కావుననే గాంధిజీ 'ఇంటిలోని పోరు ఇంతింతగాదయా' అనవలసివచ్చింది దీన్నే ఆచార్య రంగా. కృపాలనీ ప్రభృతులు 'పార్టీలోపార్టీ' యుండటం ప్రమాదకరమని విశ్లేషీకరించారు.

ఆయా ప్రకారం ఎట్టి త్యాగాలకైన వెనుదీయక వుండాలి."

ఈదీక్షతో అందరు పోస్టల్‌వుద్యోగులు సమ్మెకు సిద్ధమైవుంటే కోర్కెలు ఈడేరకపోవు. ప్రజాభిప్రాయము వారికే అనుకూలముగవుంది. వారి కోర్కెలు న్యాయసమ్మతమైనవనుట యిక అవజయమునునది వుండదు సరిగదా, కోర్కెలు ఈడేర్పనిచో సర్దార్ పటేల్ గర్జించినట్లు "ఇతర శాఖలకుగూడ వ్యాపించి,వ్యవహారమంతా స్తంభించకపోదు".

కాన ప్రభుత్వం తన మొండితనమును, మందగమనమునువీడి, తక్షణమే పోస్టల్ పనివారల కోర్కెలనీదేర్చి, విషమస్థితిని తప్పించవలెను.

పేరూరు ఫిర్కా కరణాలసంఘం.

ఈసంఘము 1939 సంవత్సరంలో ప్రారంభింపబడినది. సదరు ఫిర్కాలో 18 గ్రామాదుల వున్నవి అందరు కరణములు సభ్యులుగావున్నారు. వాల సభలుజరిగి గ్రామ కరణముల యిబ్బందులగూర్చి పలు తీర్మానములు గావింపబడి పైకి పంపబడినవి. దీనిమీద కలెక్టర్ మళ్లీ సర్వే ట్రైనింగ్‌కు పంపబడరని అనవసరంగా ఆపీసులకు వెలిపించము అని జవాబుపంపిరి. 15—7—46 తేది సమావేశములో అంతకుముందు తీర్మానములగూర్చి సమాధానములు కోరిరి. పేరూరు కరణం పొత్తి దశరధరామమూర్తి వగైరాలు 9 గురు రివిన్యూ మంత్రివర్యుకు రాయబారము పెట్టునట్లు తీర్మానముచేయబడినది. —ఒ. వి.

ముఖ్య వార్తలు

జవహర్‌లాల్‌నెహ్రూగారు శ్రీనగరానికి 24 తేది ప్రయాణమగు

* * *

మద్రాసుప్రభుత్వం ఉత్తరశిల రద్దుచేయాలని ఆలోచిస్తున్నది.

* * *

రాష్ట్రంలో ఆహారకొరత త్వరలో ఏర్పడేటట్లు వున్నందున యిప్పుడిస్తుంటే 10 ఔన్సుల బియ్యాన్ని 8 ఔన్సులకే తగ్గించాలని మంత్రులాలోచిస్తున్నారు.

* * *

జీతకోర్కెలనుతెలుపుతూ అఖిలభారత టెలిగ్రాఫు యూనియను సెక్రెటరీ వి. ఏ. చట్టీ భారత ప్రభుత్వ తంతితపాలాశాఖ డైరెక్టరుజనరలుకు సమ్మె నోటీసుపంపారు.

* * *

మహారాష్ట్రులకు ప్రత్యేకరాష్ట్రంకావాలని ఆ రాష్ట్ర కాంగ్రెస్ 16 తేదిన తీర్మానించింది.

For ladies' requirements visiT

ELEGANT STORES

NELLORE

విద్యార్థి కాంగ్రెసే విప్లవసంస్థ.

స్వాతంత్ర్యాగ్ని గుండంలో జాతీయ విద్యార్థులర్పించిన రక్తబలిదానాలే దీనిబలం.

విద్యార్థి కాంగ్రెస్‌లో చేరి జాతీయ విద్యార్థులని రుజువుచేయండి.



ఏ. యస్. ఆర్. కృష్ణ
ప్రధానకార్యదర్శి,
అం. రా. వి. కాంగ్రెస్.

1942 అఖిలభారత కాంగ్రెస్ "క్విట్ ఇండియా" స్వాతంత్ర్య విప్లవ శంఖారావంతో జాతీయదావ ప్రవహించిన జాతీయవిద్యార్థులు ఒక్కుమ్మడిగా ప్రజలు సాగించిన అపూర్వ స్వాతంత్ర్యసంగ్రామంలోదూకి తమ చివరకర్తవ్యాన్ని నిర్వర్తించడము, విద్యార్థిపెదరేషన్ గోముఖవ్యాఘ్రంవలె విద్యార్థిసంఘ వేషంలో కమ్యూనిస్టులపాలసీ భు.చ. తప్పకుండా అనుసరిస్తూ ప్రజాయుద్ధమని పరవస్తుత్రొక్కుతూ, ప్రజావిప్లవానికి ప్రతిఘాతముగా కల్పించడం.

యీనాడుగు సంవత్సరాలనుండి విద్యార్థికాంగ్రెస్ భారతజాతీయకాంగ్రెస్ అనుసరిస్తున్న విధానంలో పూర్తిగా ఏకీభవిస్తూ, కాంగ్రెస్‌నాయకత్వాన స్వాతంత్ర్యసంపాదనకు విద్యాబోధకార్యక్రమం రాజీపడని విద్యార్థుల్లోనేగాకుండా పల్లెటూరిప్రజల్లోకూడా ప్రచారంచేసి, విద్యార్థులనేగాకుండా రైతాంగాన్నుగూడా స్వాతంత్ర్యోన్ముఖుల్ని జేయడం

కాంగ్రెస్ విర్వచించిన రైతుకూలీ ప్రజారాజ్య ఆశయాన్ని వ్రజల్లో ప్రబలంగా ప్రచారంజేసి అట్టి ఆశయసాధనకు ఆహర్నిశలు విద్యార్థికాంగ్రెస్ పాటుపడుతుండడం ఆంధ్రవిద్యార్థి లందరకు తెలిసిందే.

రాజకీయంగానే గాకుండా విద్యార్థి సమస్యలను ముఖ్యంగా ఆంధ్రజిల్లాల్లోనిటిలో రిటిస్టేవ్యతిరేక బోధనంబరపడం, పలుప్రాంతాలలో "వదిపోవ" లేకుండాజేయడం.

రాజకీయాలలో పాల్గొంటున్నారనే నేరంతో విద్యార్థులను విద్యాధికార్లు విద్యాలయాలలోచేర్చుకోకుండా సామరస్యంగా ఎంతోవిజయంపొందడం విద్యార్థులందరు ఎరిగిందే.

యింకొకటి మనం గుర్తించుకోవాలి. విద్యావిహీనమైన దేశాన్నివిజ్ఞానంవైపు పురోగమింపచేయుటకు ఒక్క ప్రభుత్వం పూనుకున్నంతమాత్రాన చాలదు. నూటికి మానుమంది చదువుకున్నవాళ్లుగా చేయాలంటే విద్యార్థులంగూడా పూనుకోవాలి. అందుకు ఒకవంపు చిత్రదోరణిలో ప్రజాపీకంమర్మ విద్యాప్రబోధం జరుగుటకే విద్యార్థికాంగ్రెస్ పూనుకొంటుంది.

యిటీవలనే మంత్రిత్రియ ప్రతిపాదనలను కాంగ్రెస్‌కార్యవర్గం 40కోట్లమందిభారతప్రజల కష్టసుఖాలను గుర్తుంచుకొని ఆలోచించి ప్రతిఘాపూర్వకంగా తాత్కాలిక ప్రభుత్వంలో చేరకుండా, రాజ్యాంగ నిర్మాణసభలో పాల్గొనేందుకు నిర్ణయించడం, దానిని మొన్న బొంబాయిలో సమావేశమైన అఖిలభారత కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో నెగ్గించడం మనం చరకు తెలిసిందే. రాజ్యాంగ నిర్ణయిక సంఘంలో పాల్గొంటున్నామని స్వాతంత్ర్యసమరానికి సన్నద్ధులుగాకుండా వుంటారేమో ఎవ్వరైనా స్వాతంత్ర్యాగ్ని గుండంలో దూకేదానికి సన్నద్ధులుగావుండాలని రాష్ట్రవ్యాప్తి నెహ్రూగార్జున మరువకుండా స్వాతంత్ర్యప్రమరంముందు కాచుకొనివుందని, దానికి మనమందరం సన్నద్ధులమౌతూ, కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలు కలిగజేసుకుని పనిచేయాలి. యిదే విద్యార్థికాంగ్రెస్ ఆశయం. యీఆశయసిద్ధికి, విద్యార్థిలోకం రవిబాబు విద్యార్థికాంగ్రెస్ అనవరతం పోరాడుతుంది. కాబట్టి విద్యార్థులందరు వయోభేదము విషకుండలాంటి ఫెడరేషన్ పాలసీనివమ్మక, విద్యార్థిఫెడరేషన్ను బహిష్కరిస్తూ విద్యార్థికాంగ్రెసులోచేరి సుశిక్షితస్వాతంత్ర్య యోధులౌతూ, మన ఆశయమైన వైకుంఠ ప్రజారాజ్యస్థాపనకు పూనుకుంటారని నమ్ముతున్నాను.

సూళ్లూరుపేటలో
మంత్రి కూర్మయ్య

హరిజన హాస్టల్ ప్రవేశోత్సవం.

ప్రచురణ కాబామాత్యులు కూర్మయ్యగారు, పరమశివన్, షణ్ముగం, వెంకటనారాయణరెడ్డి గారలు 14 తేది సాయంత్రం మద్రాసునుండి సూళ్లూరుపేట కొచ్చారు.

హరిజన హాస్టల్‌ముందు శ్రీ పరమశివన్‌గారధ్యక్షతన బహిరంగసభ జరిగింది. అధ్యక్షుని ఇంగ్లీషు ఉపన్యాసాన్ని శ్రీ వేలి శివయ్యగారు తెనిగించారు.

హరిజన హాస్టల్ తరపున యిచ్చిన మెమోరాండంలో హాస్టల్ భవన నిర్మాణానికి ప్రభుత్వం ధన సహాయం చేయాలని, హాస్టల్ పురోభివృద్ధికి తగిన సహాయంచేయాలని కోరారు. కూర్మయ్యగారు జవాబు చెపుతూ భవన నిర్మాణానికి ధనసహాయం చేయడానికిలేదని, హాస్టల్‌ను యితరవిధంగా సాయంజేసేదానికి ప్రయత్నిస్తామని తెల్పారు.

శ్రీహరికోటరైతులు మలేరియా నివారణకు ఎక్కువ ఆస్పత్రులు పెట్టించాలని రెండేండ్లుగా మొరపెట్టుకుంటే సూళ్లూరుపేట గ్రామస్తులు పోలీసుల అత్యాచారాలు ప్రబలిపోతున్నవని నివారణోపాయం చెంటనే తెలకలంచి బెప్పాను.

సభలో కాంగ్రెస్ రాజగోపాలాచార్లు. యి. వేణుగోపాల్‌రెడ్డి గారలుపన్యసించారు.

కార్యదర్శి దానుగాడు గత సంవత్సరం హాస్టల్ కార్యకలాపాలనుగురించి వివేదికను చదివి వినిపించారు. మంత్రిగారు లాంఛనంగా రాత్రముద్రనీని హరిజన హాస్టల్‌కు ప్రవేశార్హత కలుగజేశారు. యింతటితో సభసమాప్తమయింది.

మంత్రి రాత్రి కోటపోలూరులో శ్రీ వెంకటనారాయణరెడ్డిగారి ఆతిథ్యంస్వీకరించి మద్రాసువెళ్లిరి. ఈ హాస్టలు విషయంలో కార్యదర్శి సీతారామదాను గారినిరుపమానసేవ చిరస్మరణీయము.

సూళ్లూరుపేట జాతీయ షాహుకారు కూలీల జట్ల కార్మిక సంఘం.

ఈసంఘం గత ఆదివారం శ్రీ అడ్డేవల్లి రామారావు వాయకత్వాన పురవీధులలో ఊరేగింపు జరిపింది. స్థానిక టేంబర్‌లో సంఘం పఱిన శ్రీ జనపరెడ్డి సింహాచలం. శ్రీయుతులు బోను అప్పల స్వామి, ఆముదాల అప్పలస్వామిగారలు సంప్రదించిన పరిశంగా, కూలీల మజూరీలు పెంచినవి. అత్యంతకరకరమైన ఉసుం వనూళ్లు నిర్మిపోయినవి.

—మా. వి.



శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము :: నెల్లూరు

విటా - అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేత రక్తప్రదరము, ఋతుశూల, ఋతుబంధము, నపుంసకత్వము, విద్రధులందుల బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి బాధిక్కుగా చనిచేయును.
వెల సీసా రు 2-8-0.
సి. ఆర్. గోపాల్ బ్రదర్స్
బ్యాంకురోడ్డు-నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి, పైడాపూరు, మదరాసు.
కుంటికోడుము బ్రాంచి: 7, పారంగపాణికోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి: 16, పుగళియన్‌వీధి, తెప్పకుళం, P. O.
అన్ని మందులషాపులలోను దొరకును.

కామినియా నూనె (రిజిష్టర్డు)
శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓదో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాదపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలవెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.
Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2



బయోటోనా
మీ పిల్లల ఆరోగ్యము, బలము సంపూర్ణపరచుటకు యిది మంచి టానిక్. మంచి పలుపరుస యొప్పటి విద్దలు దొరుకుగానుందురు.
రాయ్ & కో., బొంబాయి 2.

జమీందారీ జలాశయాలను ప్రభుత్వమే రిపేర్లు చేయాలి.

వెంకటగిరి జమీన్‌లో నీటివసతుల దుస్థితి

రా. మహానంద
జిల్లా జమీన్ రైతుసంఘ కార్యదర్శి.

వెంకటగిరి జమీన్‌లో చెర్వులరిపేర్లు ఎన్నో సంవత్సరాలనుండిలేక అధ్వాన్నస్థితిలోవుంది. వున్న ఆయకట్టులో కొద్దిభాగముకూడా పూర్తిగా సాగుకాక మెట్టపైర్లు వేసేగతిపట్టింది కొన్నితాలూకాల్లో. వున్న నీటివసతులగతి యిలావున్నది ఎన్నోవాగులు,నదుల నీరు వృధాగాపోతూ సాగుకు ఒక్కచుక్కకూడా వుపయోగించుకొనుటకు వీలులేకుండావున్నది. మరీ మెట్టతాలూకాల్లోనిభూములు సారవంతమైనవిగాక, సకాలంలో కావలసినవర్షాలులేక పైర్లు సరిగాపండక పోగా, యీ వాటిచెర్వులలో నీరునిల్వక, సర్పినను రెండు మూడుసార్లు నిండితేగాని కొద్ది ఆయకట్టు కూడా సాగుగావున్నది. యీవిధంగా రైతాంగం మాడుతూ చెర్వులరిపేర్లకు ఎన్నోఅర్జీలుయిచ్చి మొర పెట్టుకున్ననూ విచారించినదిక్కులేదు. క్రొత్తరిజిస్ట్రేషన్ చట్టంవచ్చిననూ ఒక్కచెర్వుకూడా రిపేరు కాబడలేదు. కలెక్టర్లకు మొరపెట్టుకుంటే యిదిగో అదిగోనని కాలహరణం. పైగా వారు యింతవరకు రోవలచెయ్యమంటే తగినసిబ్బందిలేదని సంవత్సరాలతరబడిఅవుతూ,రిపేర్లకు ప్రభుత్వంనుండి అప్పు తీసుకొని, ఏదోచెర్వుల ఎత్తిమేట్లపై ఖర్చుపెట్టినామని వారి ఇంజనీరింగుశాఖ సిబ్బందిఖర్చునంతా వాటిలో కల్పి గుండుఅంతెలు ప్రభుత్వానికిచూపుతూ మోసగించుచున్నారు. ఒకవంక అత్యధిక ఆహారపంటలు పండించమని రైతులకుచెబుతూ, అసలు నీటివసతుల దిక్కుచూడకుండా, రైతులుతాముస్వయంగా రిపేర్లు జర్పుకుంటామన్నా పర్మిషనుయివ్వకుండా వుంటున్నారు. మాజిల్లాసంఘంతరపున జిల్లాఅంతట చెర్వుల స్థితి దర్యాప్తుచేసి వందలకొలది గ్రామాలనుండి మహజర్లుపంపినాము. కాని ఒక్కదానిపైకూడా చర్య తీసుకొని పూర్తిరిపేర్లు జరిపించకపోగా 10, 25 ఖర్చుపెట్టినామని సిబ్బంది జీతాలఖర్చుక్రింద చూపుతున్నారు. మచ్చుకుచూడండి. దర్శితాలూకాలో కొచ్చర్లకోటచెర్వు పెద్దది. పూర్వం గుండ్లకమ్మనదినుండి కాల్వకూడావుండి పూడిపోయింది. యీచెర్వు 5, 6 గ్రామాలకు సంబంధించినది. యిది 1936 తెగి గండ్లుపడింది. అప్పటినుండి మాగాణిలో మెట్టపైర్లే. 1942 లో అర్జీలుయిచ్చి రిపోర్టుచేయగా 1943 జూలైలోగా రిపేరుచేయించమని వుత్తర్వు కాని ఆగస్టులో మట్టిపని మొదలెట్టినారు. మళ్లీఆసి 5000 పని చేసినట్టు తప్పురిపోర్టు. యిప్పటివరకు ఎన్నో అర్జీలుయిచ్చినా రిపేర్లు పూర్తికాలేదు. యీచెర్వుకు పూర్తిరిపేర్లుజరిపి దాపునవున్న గుండ్లకమ్మనదినుండి పూర్వంవున్నకాల్వ త్రవ్వించిన కొన్నివేలయకరాలు సాగై ఆహారాలలో పూర్తిగ్రామాలు లాభపడి వందలాది టన్నులధాన్యం ఎగుమతికూడాకాబడును యీ విషయం ఎన్నోరైతుసభలద్వారా ప్రభుత్వానికి తెల్పినాం. కాని విచారించినదిక్కులేదు. యీ ప్రాంతమంతా పంటలులేక కరువుతో మలమలమాడుతుంటే చూచి ఆనందించేవారేగాని వుద్యోగులు, సహాయపడినవారు లేరు.

యిలాటి నిదర్శనాలెన్నోవున్నవి. కాంగ్రెసు మంత్రివర్గంరాకముందే జమీన్లలోని జలాశయాల ప్రభుత్వం స్వాధీనపరచింది నేరుగా ప్రభుత్వమే రిపేర్లుచేయించాలనీ, ఈయిబ్బందులు తొలగుపరకు నీటిపాలన కలెక్టర్లక్రిందవుంచవని ఆందోళనచేశాం. కాని ప్రభుత్వం కదలలేదు. కాంగ్రెసు మంత్రివర్గానికి యీమధ్య యిదేసూచించాం. కాని వారు ఇదిగో ఆగస్టులో చట్టంచేస్తామన్నారేగాని. ప్రస్తుతమున్న కరువుసమస్యనుండి బయలపడుటకు తక్షణసమస్యగానైనా యీ జలాశయాల రిపేర్లకు పూనుకోలేదు. లోగడ అధ్వాయిజర్ల నిరంకుశపాలనలో యిలాటి ముఖ్యమైన, ప్రజానీకానికి కూడుపెట్టుసమస్యలకు ప్రాధాన్యమివ్వక విస్మరించినందువల్లనే కష్టంచేసే కూలీ, పండించేరైతు అర్థాకలితోవస్తూ చేయవలసిన సాగుకూడా చేయలేకపోతున్నారు. ప్రభుత్వం మద్యనిషేధం, హరిజనోద్ధరణ, గ్రామోద్ధరణ కార్యాలకు ప్రస్తుతంచూపు ప్రాముఖ్యాన్ని యీ విషయంలో చూపకపోవడం రైతాంగాన్ని కలవరపరుస్తున్నది. ఎప్పుడో జమీందారీవిధానాన్ని రద్దుపరచి రైతుకు తోడ్పడేదానికన్నా, దేశంలోవున్న కరువురాక్షసిని కసితం వచ్చేసంవత్సరానికైనా పారద్రోలుటకు ఇప్పటినుండి ఈనీటివసతుల రిపేర్లకు, అభివృద్ధికి పూనుకోవాలి. అసలు కూడువుంటే జీవించడం, దరిమిలా తదితరవిషయాలు. యీబడ్జెటులో కొన్నికోట్లయినా ప్రత్యేకించి ప్రభుత్వమే స్వయంగా, సిబ్బందినేర్పరచి, యివి రిపేర్లుజరిపించి, అవెన్ను జమీందార్ల కిచ్చు పరిహారంనుండి పిరాయించుకోవచ్చుగదా ప్రజల వద్ద, ప్రజాసంస్థలలో లక్షలాదిధనం మూల్గుతుంటే ప్రభుత్వం అప్పుతీసుకొని యీపనికి పూనుకుంటే ఆనందం ఆంధ్రదేశంలో కరువెందుకుంటుంది. జమీన్ రైతుల ఆకాంక్షతయగు ప్రజావి ప్రకాశంగారు ముందిపనికి పూనుకోవాలి. యీబడ్జెటులోనే ప్రత్యేకంగా ఎలాటుమెంటుయిచ్చి రిపేర్లు జరిగించకపోతే వంటలున్నా. వచ్చేసంవత్సరం కరువు. యీకొర్తిరేషనుతో రైతాంగం పనుబువదలుకుంటాము పిద్వారా ఎన్నోప్రాణులకు నష్టంకలుగవచ్చు.

వెంకటగిరి తా॥ జలాశయముల దుస్థితి

—(•)—

కోటవాకిళ్లయేరు బాగుచేస్తే 25 గ్రామాల సుభిక్షం.

వెంకటగిరితాలూకా మెట్టప్రదేశమైనందుచేత వ్యవసాయము కేవలము చెరువునీటిపై ఆధారపడియున్నది. యీతాలూకాలో చెరువులు పెద్దవ్యాత్ములు యేకరాలుములనాడు సృష్టించినారోకాని, నాటిమొదలు యింతవరకు యీజమీందారీ పరిపాలనలో వాటికి మట్టిమైనపేని కట్టలు రిపేరుచేసిన పాపానపోలేదు. జమీందారును నమ్ముకొంటే లాభంలేదు ప్రభుత్వమే బాగుచేయించాల.

కోటవాకిళ్ళయేరు.

ఆల్తూరుపాడు గ్రామమునకు సమీపమున కోటవాకిళ్ల వరదయేరు ఒకటియున్నది. యిది రిపేరుచేయించిన షుమారు 25 గ్రామములకు సౌకర్యము. 4 సంవత్సరముల క్రితము ఈకాలువపని ప్రారంభించి యేకారణముచేతనో పనిని నిలిపివేసినారు. నిలిపినందున ముందువచ్చుచుండినపేళ్లుకూడ నిలిచిపోయినవి. ఈయేరు రిపేరుచేయించినయెడల షుమారు 25 గ్రామములు వ్యవసాయమునందు కృషిచేసి అధికాహారోత్పత్తికి తోడ్పడగలరు. కాన ప్రభుత్వంవారు తగు శ్రద్ధగైకొని ఈజలాశయములను జమీందార్లచేరిపేర్లు చేయించక తామే చేయించాలని కోరుచున్నాను.

జమీన్‌రైతులకు హెచ్చరిక.

యీనెల 27, 28 తేదులలో రివిన్యూశాఖామంత్రి కళావెంకటరావుగారు నెల్లూరుజిల్లాలోపర్యటించబోవుచున్నారు కావున జమీన్‌రైతులెల్లరు వారి వారి జలాశయముల, కంచెల, అధికపుల్లరుల, అధికశిస్తుల మొదలగు ఇబ్బందులంగూర్చి పూర్తిగా నివేదించవలెను కోరుచున్నాము.

ఆర్. రామానాయుడు,
వెంకటగిరితాలూకా కాంగ్రెసుకార్యదర్శి.



బీటా - కాఫిన్

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టు నొప్పులు అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగాపనిచేయును. వాడుకొనువిధము పొట్లములో నుండును.

పొట్లం 3 మాత్రలు 1 అణా.

Bita Lax

బీటాలాక్సు-

ఇది చాక్‌లెట్ భేదిమాత్రలు. సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

పొట్లం 2 బిళ్లలు 1 అణా.

అన్ని మందుల షాపుల్లోను లభ్యమగును.

ప్రసిద్ధిగాంచిన

నాగపూర్ నారింజ (సంత్రా)

బత్తానారింజ అంట్లు

*

ప్రభుత్వ వ్యవసాయ ప్రదర్శనం (లక్నో) లో రజితపతకము, సర్టిఫికెట్లు పొందినది. గ్వాలియర్ ప్రభుత్వ తోటలశాఖ డైరెక్టర్ శ్రీ. టి. యం. తెంచి (F.L.S; F.R.H.S.) గారి ప్రశంస. జోధ్‌పూర్ సంస్థాన సర్టిఫికెట్లు బడసినవి.

ఎన్ని వేల అంట్లు కావలసినా సప్లయిచేస్తాం.

మా ఇంగ్లీషు లేక హిందీ క్యాటలాగుకై వ్రాయండి.

Address:- B. B. PATEL
Nursery Gardens.
UBALI (P.o.)
NAGPUR (C. P.)

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నెల్లూరు జిల్లా కోర్టులో
ఎ. ఎస్. నెం. 118/46.

అప్పిల్యాంట్లు:—తూములూరు పర్వతమ్మమ్మ.
రెస్పాండెంటు:—తూములూరు మహాలక్ష్మమ్మ.

సాకీని కొత్తపట్నం, ఒంగోలుతాలూకా.

యీనెంబరు రెస్పాండెటుకు అప్పీలునోటీసు జారీకానందున పేపరులో ప్రచురణచేయవలసినదిగా కోర్టువారు వుత్తర్వుచేయుచూ తే 23—7—48 దికి వాయిదావేసినారు గనుక సదరువాయిదారోజు పగలు 10 గంటలకు రెస్పాండెంటు యీకోర్టువారియెదుట హాజరై తమకుగల ఆక్షేపణ తెలుపుకోవలెను. లేనియెడల అప్పీలు యెక్సుపార్టీగా తీర్మానం కాబడునని తెలుసుకునేది.

దరణికోట సుబ్రహ్మణ్యం,
అప్పిల్యాంట్లప్లీడరు.

బాబా కమర్షియల్ ఏజన్సీలు

'బాబానివాస్', తిప్పరాజువారివీధి, నెల్లూరు.

పర్మినరు మాన్యుఫాక్చరర్లు, సోలుఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు, స్పెషలు స్టాకిస్టులు, కంట్రాక్టర్లు, మందినెయ్యి, నువ్వులనూనె ఎగుమతిదారులు, కమీషను ఏజెంట్లున్నూ—

కావలి:— మా ఏజన్సీలతరపున పనిచేయుటకు, రు 30/-, 40/-, 50/- లేక 60/- ల నెలజీతములమీద అనుభవశాలురగు ఏజెంట్లు. వివరములకు వ్రాయుడు.

రంగూన్ టేకు

దూలాలు - దంతులు వరములు వగైరా అమ్మబడును.

—పురి వెంకటసుబ్బయ్య
కోమలవిలాస్ ప్రక్క సైకిల్‌షాపు
ట్రంకురోడ్డు — నెల్లూరు.

జీవమిత్ర సీసా 1-కి రు. 1—8—0

వల్పనైన యింద్రియము గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.

యమ్. వి. శాస్త్రి అండ్ కో.
ముప్పవరం, పెరిదేపిపోస్టు. (వయా) ఒంగోలు.

గూడూరులో

ఇండ్లస్థలము అమ్మకము.

★

1 ఎకరా విస్తీర్ణము! సబ్‌కలెక్టర్ బంగళాకున్ను గవర్నమెంటు జింగాలీ ఫ్యాక్టరుకున్ను దగ్గర ఒక అంకణము 15 రూ. పైన Offers (ఆఫర్సు) మాత్రమే ఆలోచించబడును.

కె. యమ్. మొదలియార్, అడ్వకేటు.
4 న్యూస్ట్రీట్, రంగనాథపురం
చెట్‌పట్—మద్రాసు.

అన్నిదంత చికిత్సలకు -
- పండ్లు కట్టుకొనుటకు



ఆంధ్ర దంత వైద్యాలయము,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటిచికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

దివాకర స్టోర్సు

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

సుధాచంద్రిక.

"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"
అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

నెల్లూరు చుట్టుపట్ల

నెల్లూరు గాంధీపార్కు హెడ్ పోస్టాఫీసునుకొని వుండిన పేక్ బజారు మొహిద్దీన్‌మీద 11 తేది రాత్రి 1002, 1020 క్రాస్సేక్షన్లు ప్రాసిక్యూషన్ చేశారని. యిట్లా ప్రజలమీద అనవసర పోలీసుజులుం అన్యాయమని ముస్లింలీగు కార్యదర్శి రిడ్పీనూపనెంటుకు తెలిపి శ్రద్ధ బుచ్చుకుంటున్నారు

* * *

గ్రామ పంచాయితీ పంఘాల నిర్ణయంలో చాలా అక్రమాలు జరుగుతున్నవని అనేకచోట్లనుండి తెలుస్తున్నది. అధికారులు ప్రజామోదముకాకుండా, విరంకుశంగా తమకు ఇష్టపరిపాలనందు తోరుగానుండు తమకిష్టమొచ్చినవారిని నామినేటుచేస్తున్నారట. ఇది అక్రమంకారు. ఊరిప్రజల సమావేశ పరచి, గ్రామపెద్దలందరి సమ్మతంమీద గ్రామ ప్రజల ప్రతినిధులుగానుండు వారిని యెన్నుకొనుట బాగుంటుంది. కాని ఎవ్వరో నగరంకేర్తరికాడ తవ కిష్టమొచ్చినవారిని పిల్చి వారిపేర్లను ఊరిప్రజలకు తెలియకుండా వారే ప్రజల ప్రతినిధులని ప్రైకి వంపడం సరిలేదు. గ్రామ పంచాయితీలన్నపుడు గ్రామ ప్రజలామోదాన్ని పూర్తిగా పొంది యుండవలె.

* * *

సర్వేపల్లెలో కారంశెట్టి వెంకటరంగయ్యశెట్టి మంచి జాతీయభావాలతో దేశసేవ ఉపకరించే వ్యక్తి. ఖద్దరుప్ర పత్రిమార్గాలు, విధాయకము బాగా తెలుసు. పేదవారుకాబట్టి జీవంయిచ్చి యెక్కడన్నా వుపయోగించుకోమంటారు. మరి యీరోజుల్లోనైనా అటువంటి వుపయోగకరమైన వ్యక్తుల పోషించకుండే యెట్లు?

* * *

15 తేది పంజీవరెడ్డి అధ్యక్షతన కొండవీడు హాస్టల్లో విద్యార్థికాంగ్రెస్ 'డే' జరిగింది. పరీక్షాఫలితాలు యెక్కువచేయాలని, వార్దావిధానాన్ని అమలు పరచాలని వగైరా తీర్మానాలుచేసిరి.

* * *

18 తేది సాయంత్రం 6 గంటలకు టౌనుహాల్లో విద్యార్థికాంగ్రెస్ ఆధ్వర్యాన బెజవాడ గోపాలరెడ్డిగారధ్యక్షతన దక్షిణాఫ్రికా భారతీయ సత్యాగ్రహ దినోత్సవము జరిగింది. మనకు ముందు స్వతంత్రంలేనిదే మనవారిక్షేమం యెక్కడా చక్కబెట్టలేము కావున భారతదేశ స్వాతంత్ర్యాన్ని వెనువెంటనే తెచ్చుకోవాలని అధ్యక్షులుపన్యసించిరి. కాలేజి లెక్చరర్ డాక్టర్ అలెగ్జాండరు వగైరాలుపన్యసించారు.

* * *

వీరన్నాచారిగారి పుణ్యమాఅంటూ విశ్వబ్రాహ్మణ నిధివారు యీసంవత్సరం విద్యార్థులకు రు 498-2-0 వేతనాలిచ్చుటకు నిశ్చయించుకున్నారు.

* * *

రేపు 28 తేది టౌనుహాల్లో చిలకమర్తి లక్ష్మీనృసింహంపంతులుగారి స్మారక సభ. సభానంతరం రా. 8-30 గం॥కు వారిచేరచింపబడిన గయోపాఖ్యానాన్ని నటిస్తారు.

* * *

రివిన్యూమంత్రి కరంటేగారికి నెల్లూరుజిల్లాలో సూళ్ళూరుపేట రాపూరుతాలూకాలు మొదలు దర్శివరకు యీనెల 27, 28, 29 తేదుల్లో కార్యక్రమంవుండినదని, కాని యిప్పుడు రాపూరుతాలూకాలో ప్రోగ్రాం లేదని, 27 తేది జిల్లాకాంగ్రెస్ ఎన్నికలుగాబట్టి ప్రోగ్రాం మార్చవలెనని జిల్లాకాంగ్రెస్‌వారు వ్రాశారని, యింకా వివరాలేమి తెలపలేదని తెలుస్తున్నది.

* * *

ఈదూరు అడవిపల్లపల్ల అపచారం జరిగిందని వార్త. దక్షిణామూర్తిగారు శామురికేసంవెళ్లి విచారించి తగుచర్య పుచ్చుకోండి.

* * *

బండేపల్లి గ్రామానికి గుడ్డలకోటా నవాబుపేట అయితా వెంకటసుబ్బయ్య అంగడి కిచ్చారని. కోటా రాగా 28-6-46 తేదిన కోటా దారు జాబువ్రాస్తే 3-7-46 తేది బండేపల్లి చేరిందని అది చూచుకొని వచ్చి అడిగితే యీ లోపల మా వాయిదవాళ్ళ కిచ్చామన్నారని. అన్యాయంటాము దిక్కులేక కాస్త యెవరన్నా విచారింపరాదేమి?

జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

జిల్లా కాంగ్రెస్ ఎన్నికలలో పోటీవుండిన కొందరి అభ్యర్థుల పరితాలు.

మరుమనూరు.—	
యింటికృష్ణరావు	68
శ్రీకొలను దశరథరామిరెడ్డి	24
విడిమునిలి:—	
పెనుబోలు సుబ్బయ్య	285
రెంటాల కృష్ణమ్మ	181
చెడిపోయినవి	4
వెంకటగిరిటవున్:—	
చీర్ల గురునాథం	290
కల్యాణరావు	121
నాయుడుపేట:—	
దేవరా వెంకురామయ్య	288
పనం పోలయ్య	34
పార్లపల్లె:—	
కాకు సుబ్బారామిరెడ్డి	70
పుచ్చూరు రమణారెడ్డి	69
కావలితాలూకా	
బ్రాహ్మణక్రాక:—	
వంచేరు వరదారెడ్డి	70
వెంమూరు వెంకురెడ్డి	25
జలదంకి:—	
తిప్పారెడ్డి రమణారెడ్డి	60
గ్రంధి తిరువెంగళగుప్త	49
లింగరాజు అగ్రహారం:—	
కాను కొండపనాయుడు	94
తిప్పారెడ్డి మాలకొండారెడ్డి	3
దామరిల:—	
దొడ్డంరెడ్డి దాదిరెడ్డి	99
పొన్నలగడ్డ కొండపనాయుడు	48
చెడిపోయినవి	3
కొమ్మి:—	
మన్నేపల్లి సుబ్బరావు	47
కూనం నర్సారెడ్డి	41
నర్రవాడ (ఉదయగిరి):—	
పత్తిపాటి వెంకయ్యనాయుడు	43
అగస్త్యరాజు సుబ్బరాయుడు	1
పొదలకూరు (రాపూరు తా॥):—	
దేగా రామరెడ్డి	250
దొడ్డి వెంకటరత్నం	109
చెడిపోయినవి	3
కడివేడు (గూడూరు తా॥):—	
మందపాటి లింగారెడ్డి	62
కాశీభట్ల రామకృష్ణయ్య	47

నెల్లూరు బ్రాంకురోడ్డు నియోజకవర్గం అభ్యర్థి వేమూరులక్ష్మయ్య ఉపసంహరించుకున్నారు. మన్నేపల్లి హనుమంతరావుగారు ఎన్నుకోబడిరి

బజారు ధరలు

మెంగానుకులు పుట్టి 1కి ఆసామిధర	145— 8—0
బాడిగలు	5— 0—0
బోనసు పుట్టి1కి	22— 0—0
మొత్తం పుట్టి 1కి ధర	172— 8—0
రాగులు పుట్టి1కి ఆసామిధర	183—10—0
జొన్నలు పుట్టి 1కి	190— 0—0
మినుములు బస్తా	27— 0—0
మిర్చి వీ 1కి	2—12—0
సవర ధర	రు 62—8—0
వెండి తులం	1—10—0

రాపూరు తా॥ బావులకు 500 రూ. సబ్‌సిడి యివ్వండి.

రాపూరు తాలూకా కొండప్రదేశం. కరువు యేరిరుగూడాను. అంచేత యిరిగేషన్ బావులకు యిప్పిచ్చియుండే సబ్‌సిడి రు 300 లుగా గాక రాయలసీమలో యిచ్చిన ప్రకారం రు 500 ల చొప్పున యిచ్చి. అగస్త్యరాజుగారిక గరువు యిప్పించాలని కోరుతున్నాము [illegible] రామిరెడ్డి.

పల్లెటూళ్ళు

కిరసనాయిలు

కిరసనాయిలు యిదివరకు సీసా ౧ కి క్రయం రు ౦-౨-౯ వుండింది. ఇప్పుడు ౦-౨-౦ లకు తగ్గించారు. కాని పల్లెల్లో అల్లా ౦-౨-౯లే యింకా తీసికుంటున్నారట, ఎక్కువ యివ్వవప్పు.

మిల్లుగుడ్డలు.

మిల్లుగుడ్డల కోటాలు వచ్చినపుడు పల్లెల్లో అధికారులు వర్తకులు కలిసి పంచుకుంటున్నారట. గ్రామ పంచాయితీలు యేర్పడుచున్నవే వారి సముఖమున ప్రజలకు సమానంగా పంచగూడదా?

సర్వేపల్లి

సారాయి అంగడి పూరిమద్యనపెట్టారు. త్రాగినవారు బండకూతలు కూసుకుంటూ పంసారికొంపల మధ్యన అరుచుకుంటున్నారు. దీన్ని ఊరిబయట పెట్టించరయ్యా? —పాదుడు.

శ్రీహరికోట.

మాఆసుపత్రికి డాక్టరేలేదు. ఆరునెలలనాడు సెలవుచేసుకొనిపోయారు. బేదిమాత్రకుగూడ దిక్కులేదు. చాలఅన్యాయం. ఇక్కడ పూర్తిగా మలేరియావున్నది. దీనికి నివారణమార్గమేలేదా? గోవిందురెడ్డిగారు ఒక్కసారివచ్చి చూడేమి యీప్రదేశానికి.

—మోర్ల గోవిందమ్మ.

బుచ్చిరెడ్డిపాళెం.

12 తేది వేనేతకాంగ్రెస్ సమావేశంజరిగింది—జిల్లాదేనేతకాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణయ్యగారధ్యక్షత. పములుల వెంకటేశ్వర్లు, మార్కాపురం శ్రీరాములుగార్లను అధ్యక్ష కార్యదర్శులుగను, మరి 13 గురను సభ్యులుగ యెన్నుకొన్నారు—ఒ. వి.

ధాన్యం కంట్రోల్ ధరకుపైన అమ్మినా బోనసు తగ్గించరు

—(•)—

రైతులకు ముఖ్యమైన హెచ్చరిక.

కాంగ్రెసుగవర్నమెంటువారు జూన్, జులై నెలలో అమ్మరధాన్యమునకు యిచ్చుబోనసుమగురించి కోవూరు, నెల్లూరుతాలూకాలలో ధాన్యము వ్యాపారస్తులవల్ల ధాన్యము కంట్రోలు రు 140-10-0 లు ఏర్పాటుచేసియున్నదనిన్ని రైతులు అధనంగా అమ్ముకొన్న ధరలో అధనంగావుండు మొత్తమును కంట్రోలుధర మించినమొత్తమును బోనస్సులో తగ్గించెదరని ఒకవదంతి బయలుదేరింది. దానివల్ల రైతుల ధాన్యము విక్రయధర ఎట్లునిర్ణయించుకొన్నను రశీదులు పుట్టి 1-కి రు 140-10-0 లు లెక్కను తీసుకొనుచున్నారు. అట్లు తీసుకొన అవసరములేదు. ఏలననగా శ్రీ కలెక్టరువారు కోవూరు, నెల్లూరుతాలూకాలలో గ్రామనిర్ణయధర నియమించలేదు. రైతులకు బోనస్సు ప్రకటనకుముందు ధాన్యము వ్యాపారస్తులు ఆసాములకు చేరికి పుట్టి 1 కి రు 148-0-0 లేక 150-0-0 లవరకు యిస్తూయుండినారు. యిప్పుడు రైతులు ధాన్యంధర వారు పైపెన్నుబార్లకు ఎంత మొత్తమునకు అమ్ముకుంటే అంతమొత్తమునకు రశీదుపొందవచ్చును. అధనము మొత్తమును బోనస్సులో తగ్గించరు. ఈవిషయము నేను జిల్లాకలెక్టరువారితోమాట్లాడినాను. వారుకూడా అట్లుతగ్గించరు అనిచెప్పినారు. గాన ఈవిషయము అందరికి తెలియపరచినాను. ధాన్యము అమ్మరైతులు అమ్మినమొత్తమునకు రశీదులు తీసుకొనవలెను. యీమాసముతో బోనస్సు ధాన్యము కొలవబడినదానికి కాకుండా తిరుగ తే 17 ది ప్రకటనలో తెలాఖరువరకు ధాన్యముకొలత పూర్తికావియెడల సిక్కా సప్లయిఆఫీసుకు ఎంతధాన్యము రైతుఅమ్మునది 31-7-46 తేదిలోపల తెలిపి, అట్లు తెలిపినందుకు రశీదు పొందినయెడల అట్టిరైతులకుకూడా బోనస్సు యివ్వబడును అని తెలిపినారు, కాబట్టిరైతులువారికి అవసరములకు కావలసినదిపోను పెల్వధాన్యమును విదుదంచేయ కోరుచున్నాను.

తేటూరు సుబ్బరామిరెడ్డి, యం. యల్. సి

9000 కేసులు నయమైనవి

టాన్సినాల్

TONSINOL



కత్తి కోతలేని మందు

40 రోజులకు రు 9. 20 రోజులకు రు 5.

టాన్సినాల్ అన్ని మందులషాపుల్లో అమ్ముతుంది.

టాన్సినాల్ లేబరేటరీ

53, గోవిందప్పనాయకన్‌వీధి, జి.టి. మద్రాసు.

నోటీస్.

యుహోమియోపతిక్ పండిత

— — డాక్టర్ పి. వి. యస్. రావు,

(దీర్ఘరోగ చికిత్సానిపుణులు)

103, గోపురంవీధి, రంగనాయకులపేట, నెల్లూరు

స్త్రీ - పురుషుల సమస్త కఠిన, దీర్ఘ వ్యాధులను హామీమీద బాగుచేయుచున్నారు.

మనవి

ఆనందసుధ — సమస్త వ్యాధులకు 8 డ్రా॥ సీసా రు 3—0—0.

*

ఆరోగ్యసుధ — సమస్త సెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.

*

స్త్రీసుధ — స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.

*

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,

రాజమండ్రి :: (M.S. M. RY.)

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు,

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. దేనివి అర్డరుఇస్తే వెంటనేచేసి యివ్వబడును.

కాకర్ల కామాక్షియ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, రుద్రవాతం, వచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షియ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7—0—0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,

183 కాకర్లవారివీధి, నెల్లూరు.

ఈ శకరు రత్నపురుష లేహ్యం

ఆంధ్రదేశ మునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.

ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి

* లోకాభిరామాయణం *

(మొదటిపేజీ కొరవ)

కాని నెహ్రూజీ, మా అనుమానం వేరువిధంగా పోతున్నది. నమస్య-మనకిష్టమైన పంరిపత్రం వ్రాయడం కాదు-మనకిష్టమైనపత్రం బ్రిటనుకు అంగీకారంకాకపోతే ఏమిటిజరగాలె? రాజ్యాంగమనది. మనతో మన వరకుంపై ఇష్టపడితే పరాయివారు సంతికి రమ్మనమనండి. తేకపోతే పొమ్మనండి. ఢిల్లీ పరిషత్తులో చర్చసాగినకొద్దీ, యీవిధంగా స్లేట్ తిరగత్రిప్పి వేయవలసివస్తుంది. లేకుంటే ఇంగ్లండు పేచీని మనం ఎదుర్కోలేము. మనకిష్టమైన రాజ్యాంగాన్ని పరిషత్తు ఆమోదించాలె. అంతేపని. మిగిలిన పాయింట్లలోనైతం బ్రిటిష్‌శక్తులతో, బ్రిటిష్ - భారత బొమ్మలతో ప్రజలకు విరోధమైనరాతలు ఎంతమాత్రం పనికిరావు. అందుచేత ఢిల్లీపరిషత్తు లోపలజరిగే చర్చలకు గత్యంతరం ఎప్పటికప్పుడు మున్ముందరా వంలో వెలుపలదేశానికి వెల్లడికావలెను. లోపల కుట్రపుంతంత్రాలు మిరిమీరితే, వెలుపల 'నిజమైన ప్రజాపరిషత్తు కావలెను. దానివ్యహావమిది'అని ఆందోళన సాగవలెను. ఆదినాదాన్ని బలపరుస్తూ దేశంలోని సర్వశక్తులనూ సమీకరించవలెను. ఈదెబ్బకు హడలి, ఢిల్లీపరిషత్తు పేచీ-రహితమైపోయినా సరే సరి. లేకుంటే నేటి-రష్యా-బ్రహ్మ 'వికోరే' లెనిన్ చేసినపనినే మన నెహ్రూజీ చేయకతప్పదు. పేచీకోరులకు పెరికిరి చూపించకతప్పదు. అవసరమైతే, సిద్ధంగావున్న 'జాతీయసేన'వైపు వారిదృష్టినిత్రిప్పక తప్పదు. పరిషత్తు రక్షించేటందుకు ఆజాద్ పౌజును నియమించవలసిందని వంగవిప్లవనేత నిహారేందు దత్త మజుందార్ చేసినసూచన తాత్పర్యమిదేనను కుంటా. ప్రజాపరిషత్తును సమావేశపరచవలసిందని రష్యాలో పేచీకోర్లహడావిడి పెద్దదైపోయింది. అందులో బోల్షివిజమును చంపుదామని వారిఆలోచన. లెనిన్ఎత్తుకు పైఎత్తువేసినాడు. సమావేశపరచినాడు ఇదికర్తవ్యం అనిచెప్పి, ఆమోదించమన్నాడు. పేచీ వచ్చింది. బలప్రయోగంచేత పరిషత్తును ముగింపు చేయించాడు. ఇది ప్రజాపరిషత్తుకాదు ప్రజానిరోధ పరిషత్తు అనిగద్దించి బల్లగుద్ది ప్రపంచచరిత్రలో ప్రజావిరోధ పరిషత్తులను, పేచీకోరు పరిషత్తులను సమావేశపరచేవారందరికీ శాశ్వతంగా గుణపాఠం లెనిన్ నేర్పినాడు. కాని స్వార్థపరులైన మూర్ఖులు మాటలతోవినరు. స్వానుభవమే వారికి గుణమియ్యగలదు.

ఇక ముస్లింలీగ్ క్రొత్తపేచీవిషయం: పరిషత్తుకు సర్వాధికారం కావాలని దేశమంతాకోరితే, సరిగా అదేవుండరాదని లియాకత్‌మతం. దీనికి ఫరీదుల్ హక్ అన్సారీ చక్కని సమాధానమిచ్చారు. ప్రజలకు, విదేశీ సర్కారుకు మధ్యవచ్చేపేచీలో లీగ్ మహాశయులు ఏపక్షం అవలంబిస్తారో చూడండి, భారతముస్లింలోకం ఇంతటనైనా వీరివిజస్వరూపాన్ని గుర్తించి, జాతీయ ముస్లిం పంథాను బలపరచవలసిందని అన్సారీ విజ్ఞప్తిచేశారు.

* * *

లేబర్‌రంగంలో తనపూర్తికాలం వినియోగించ ఒకరాష్ట్రీ కాంగ్రెస్ కార్యదర్శి పనిచేయ బూనుకోవడం శుభసూచకం. ఆంధ్రజాతీయ కార్మికోద్యమానికి తోడ్పాటుకరం. కష్టజీవి లచ్చన్న కష్టపడి పనిచేస్తే కాని పనిపుండదు. తక్షణం ఆయన చేయవలసినపని ఒకటున్నది.

మంత్రి గిరిగారినికల్పుకుని సంప్రదించి, రాబోవు కార్మికరక్షణ చిత్తుచట్టముల సారంతెల్సుకొని, ఇదివరకు ఏచట్టముల రక్షణక్రిందకు విశేషంగా రాని మోటార్‌లేబర్, ప్రెస్‌వర్కర్లు, పత్రికసమాస్తాలు వగైరాలను అందులో చేర్చేట్లుచేయవలెను. ఇంతేగాక త్వరలో స్థాపనగానున్న వేతననిర్ణయసంఘము లవని విధంమేమిటో తెల్సుకోవలెను. లేబర్‌డిపార్టుమెంటు వివరాలఅన్నీ లచ్చన్న సెక్రటేరియటులో కరతలామలకమై వుండవలెను.

ఇంతేగాక రైల్వే లేబర్ ఆర్గనైజేషన్ విషయమై ప్రత్యేకశ్రద్ధ వహించవలెను. పోస్టల్‌వాలను విడువరాదు. ఇందుకై తమిళ, కేరళ, కన్నడరాష్ట్రీ కాంగ్రెస్ సంఘాలతో ఐకమత్యం నెరపవలెను. (కాంగ్రెస్ రాజ్యం ఇన్ని భాషాప్రయుక్త ప్రాంతాలపైనా పెత్తనం చేస్తున్నదని పర్యవసానంలో వుండవలెను.)

అన్నిటికంటె ముఖ్యం తమకుతెలిసిన లేబర్-కాంగ్రెస్ సేవక ప్రముఖులను బెజవాడలో సమావేశపరచి, భావికార్యక్రమాన్ని చర్చించవలెనని శ్రీ గౌతు లచ్చన్నగారికి మా విజ్ఞప్తి.

అరగని వలపోతలు ఇన్నిఅందజేసిన ఈదూర్తుని పాపము శమించుగాక.

* * *

రైలుపనివాండ్రయిన తర్వాత తపాలా పనివారు తక్కెళ్ల జగ్గని ధర్మబోధవిన్నారు. రైలుపనివారివల్ల రైల్వేబోర్డువారలనే తపాలాపనివారివల్ల తపాలాశాఖ అనుకరించి కుంటిసాకులుచెప్పి తప్పించుకొనజూస్తున్నది. గాంధిజీ ఆశీస్సులను, కాంగ్రెసుప్రెసిడెంటు సానుభూతిని పొందిన తపాలాపనివారికి జయము కల్గుగాక!

తక్కెళ్ల జగ్గని ధర్మబోధ:

కూలికివిడువ గలదనిమీరు-గుట్టుతెలుసుకొండి।
కూలికిదగినవిలువదున్నుకొనే-కూలికిమరిపొండి।
పిల్లకూలికి పొప్పురుంటిరా-నెవరునెరుపుకుంద్రు।
ఐకమత్యమే అన్నిపనులకు-ఆధారమునుండీ।
కొట్టావద్దూ తిట్టావద్దూ-కోర్కెలునెరవేరుదా।
అసహాయోగముతరుణములాచి-అవలంబించండి।
దానికిమిగిలిన మంత్రతంత్రములు - ధరలోలేవండి॥

(శ్రీ పున్నన లక్ష్మీనారాయణగారు.)

నెల్లూరుజిల్లా జాతీయ అచ్చుపనివార్ల సంఘం

నెల్లూరులో 15 తేది జాతీయ ప్రెస్ వర్కర్ల సంఘము స్థాపింపబడి కె. రామలింగంగారిని అధ్యక్షులుగను, నాపూరు వెంకటసుబ్బయ్యగారిని ప్రధానకార్యదర్శిగను, మరి 5 గురిని కమిటీ సభ్యులుగను ఎన్నుకొన్నారు.

ప్రధానివద్దకు నె॥ జి॥ జమీన్‌రైతుల రాయబారం.

18—7—46 తేదిన నెల్లూరుజిల్లా జమీన్‌రైతు సంఘంవారు మద్రాసువరాని ప్రకాశంపంతులుగారి వద్దకు అసెంబ్లీసభ్యులగు శ్రీ బెజవాడ వెంకటనారాయణరెడ్డి, కమతం షణ్ముగంగార్ల నాయకత్వమున వెళ్ళిరి. వివరములు మరువారం ప్రకటించబడును.

టీచరు కావలెను.

★

కొలగట్ల పంచాయతీబోర్డు స్కూలులో పనిచేయుటకు హైయ్యర్‌గ్రేడు ప్యాసయిన టీచరు కావలెను. వివరములకు తక్షణం ఈక్రిందివారినుండి తెలుసుకోగోరుతాము.

పంచాయతీబోర్డు ప్రెసిడెంటు,
కొలగట్ల
వాకిలిపోస్టు, ఆత్మకూరుతాలూకా.

వైద్యం

స్వాస్థ్యవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు,
ఆయుర్వేదాచార్య.

దంతధావనమునకు ధనముతో బనిలేదు
పరుల నాశ్రయించు పనియులేదు
చేయవలయునన్న స్థిరపశ్చయంబొక
టున్నచాలు నన్నియున్నయట్లె.

సప్రయోజనములు సర్వత్రసులభంబు
లగు స్వదేశ్యవస్తు లవంద్రోరి
విప్రయోజనములు నిత్యదుర్లభము కా
నన్యదేశ్యములకు నరుగనేల?

టూతుపౌడర్లకును మరి టూతుపేస్టులకై ధనవ్యయమేల చేయుంగవలయు?
కలవవన్నియు మనదంతకాష్ఠవృక్షభాగముల యందె దేశీయవారలున్న.

CANDLES
in 8, 10 & 16 Ozs.
of Vizia Industries
available at Cheap Rates
Sole Agents for Nellore Dist.
RATHAN & Co.
GUDUR.

24-7-46 నుండి నెల్లూరు వినాయకలో

విరహ వేదనతో కృషించువారికి ధైర్యం
ప్రేమికులకు ఆశను యిచ్చు ప్రశస్తమైన హిందీచిత్రం

మేఘదూత



కాళిదాసు రచన ననుసరించి తీర్చిదిద్దబడినఫిలిం.

Distributors:
Famous Films Circuit - Nellore.

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.